తాగునీటి సమస్య రావొద్దు

- గ్రామాల్లో అవసరమైన చర్యలు చేపట్టాలి
- మండలాల వారీగా సమావేశాలు నిర్వహించాలి
- నీటి ఎద్దడి వివరాలు సేకరించాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 27 : రాబోయే వేసవిలో తాగునీటి సమస్య రావొద్దని, గ్రామాల్లో అవసరమైన చర్యలు సత్వరమే చేపట్టాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో నీటి ఎద్దడి వివరాలు సేకరించాలని, మంచినీటి ట్యాంక్‌లు, బోర్‌వెల్స్, హ్యాండ్ పంపులను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రతి నెల 1, 11, 21 తేదీల్లో ఓ హెచ్‌ఎస్‌ఆర్ వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు.

ముందస్తు నివేదికలు సిద్ధం చేయాలి

అనంతరం పంచాయతీరాజ్ అధికారులతో ఇంటి పన్నుల వసూళ్లు, పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఉపాధిహామీ పథకం తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై నివేదికలివ్వాలన్నారు. మంజూరై ఇంకా చేపట్టని పనులను రద్దు చేయాలని, పంచాయతీ అనుమతి లేకుండా నిర్మించే కట్టడాలపై తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి సోమవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోల ద్వారా నివేదికలు అందజేయాలని, వేసవిలో చేపట్టనున్న ఉపాధిహామీ పనులపై ముందస్తూ నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ఇంటి పన్నుల వసూళ్లు నూరు శాతం సాధించాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఆయా సమావేశాల్లో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ నిర్మల, డీఆర్డీవో నరేశ్, డీపీవో నారాయణరావు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

చెరువులు తవ్వేస్తున్నారు..

- అర్ధరాత్రుల్లో మట్టి అక్రమ రవాణా
- జేసీబీ, ట్రాక్టర్లతో జోరుగా దందా
- రైతుల ఫిర్యాదులు బుట్టదాఖలు
- భూపాలపల్లిలో జేసీబీ సీజ్

గోరికొత్తపల్లి మండలం రామయ్యకుంటలో మట్టి తరలించగా ఏర్పడిన గోతులు

భూపాలపల్లి మండలం సోలిపేట చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న దృశ్యం

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ) : రైతులకు సాగునీరందించే చెరువులు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. చెరువుల్లోని మట్టిని అక్రమంగా తవ్వి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చెరువుల వద్ద ఏకంగా జేసీబీలను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు. కొందరు అర్ధరాత్రుల్లో ఈ దందా కొనసాగిస్తుండగా మరికొందరు పట్ట పగలే దర్జాగా పని కానిచ్చేస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గం అంతా ఈ దందా కొనసాగుతున్నప్పటికీ భూపాలపల్లి, గోరికొత్తపల్లి మండలాల్లో మాత్రం హద్దు దాటుతున్నది. భూపాలపల్లి మండలం మోరంచపల్లి శివారు సోలిపేట చెరువులో కొందరు వ్యక్తులు పట్ట పగలే యథేచ్ఛగా సుమారు 30 ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తుండగా సోమవారం రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకుని జేసీబీని సీజ్ చేశారు. రెవెన్యూ అధికారులను గమనించిన డ్రైవర్లు ట్రాక్టర్లను చెరువు నుంచి ఊర్లలోకి తీసుకెళ్లారు. అలాగే గోరికొత్తపల్లి మండలంలోని రామయ్యకుంట, లంబాడికుంట, కుదురుకుంట, రసూల్‌కుంటల్లో అక్రమార్కులు అర్ధరాత్రి జేసీబీలతో సుమారు 20 రోజులుగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఇసుక క్వారీలను తలపించే విధంగా చెరువుల్లో మట్టి అక్రమ రవాణా కొనసాగుతున్నదని, వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. వర్షాలు పడితే నీరు చెరువుల్లోని తూముల వద్దకు వచ్చే పరిస్థితి లేకుండా పోతున్నదని రైతులు వాపోతున్నారు. అలాగే కొమాండ్ల చెరువు ఆయకట్టు తొలగించగా చెరువులోని నీటిని వదిలేశారని, చెరువు కట్ట మట్టిని సైతం అక్రమంగా తరలిస్తున్నారని రైతులు తెలిపారు. చెరువుల్లో అక్రమ దందా ఇష్టారాజ్యంగా జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. ఈ విషయమై తహసీల్దార్ వీరభద్రంను వివరణ కోరగా తన దృష్టికి రాలేదని, వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఐబీ డీఈ గిరిధర్ మాట్లాడుతూ గోరికొత్తపల్లి మండలంలోని చిన్నకోడెపాక పెద్ద చెరువులో నుంచి నల్లమట్టిని పొలాల్లో పోసుకునేందుకు రైతులకు అనుమతి ఇచ్చామని, ఇంకా వేరే చెరువులకు ఎలాంటి అనుమతి లేదన్నారు. రామయ్యకుంట, లంబాడికుంట నుంచి మట్టి తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎస్ఐకి ఫిర్యాదు చేశామని, మేడారం జాతర నేపథ్యంలో జాప్యం జరిగిందన్నారు. అక్రమార్కులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని డీఈ పేర్కొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

ములుగురూరల్, ఫిబ్రవరి 27 : ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమ శిక్షణ పాటించాలని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కలెక్టరేట్ నుంచి బండారుపల్లి రోడ్డులోని గిరిజన భవన్ వరకు నిర్వహించిన 2కే రన్‌ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 26 నుంచి మార్చి 2 వరకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక వారోత్సవాలను పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఎల్‌డీఎం రాజ్‌కుమార్, డీఆర్‌డీవో శ్రీనివాస్, స్థానిక యువత, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా సలీం

ఏటూరునాగారం, ఫిబ్రవరి 27 : ఏటూరునాగారం తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఖాజామొయినుద్దీన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. ఇక్కడ ఎవరినీ నియమించకపోవడంతో కన్నాయిగూడెం తహసీల్దార్ సలీంకు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు. నాలుగు రోజుల క్రితం బదిలీ ఉత్తర్వులు రాగా ఖాజామొయినుద్దీన్ ఇక్కడ నుంచి రిలీవ్ అయ్యారు. మంగళవారం సలీం బాధ్యతలు స్వీకరించారు.

కల్తీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించం

ఏటూరునాగారం, ఫిబ్రవరి 27 : 'కల్తీ పురుగు మందులు, ఎరువులు విక్రయించమని, వాటిని షాపుల దరిదాపుల్లోకి రానీయం' అని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాల యాజమానులతో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌చంద్ర ప్రమాణం చేయించారు. స్థానిక రైతు వేదికలో మంగళవారం ఏటూరునాగారం వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలోని ఏటూరునాగారం, తాడ్వాయి, మంగపేట, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలకు చెందిన డీలర్లకు ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెస్టిసైడ్స్ లైసెన్స్‌లు తప్పకుండా నిర్వహించాలని, ప్రతి వ్యాపారి తప్పకుండా ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు. రైతు దేవుళ్లకు నాణ్యమైన సరుకులనే ఇస్తామని, వారికి సేవ చేస్తామని డీలర్లతో ప్రమాణం చేశారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీధర్, ఏవో వేణుగోపాల్, ఏఈవోలు రాజ్‌కుమార్, రాజు, వివిధ మండలాలకు చెందిన డీలర్లు పాల్గొన్నారు.

యువత గంజాయి మత్తులో పడొద్దు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 27 : యువత గంజాయి మత్తులో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలో కొందరు యువకులు గంజాయికి అలువాటుపడి మత్తులో ఉంటున్నారని తెలుసుకున్న ఆయన పలువురిని అదుపులోకి తీసుకొని ఆరా తీశారు. తల్లిదండ్రుల సమక్షంలో వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. గంజాయి తరలించినా, అలవాటు పడినా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఎస్సై హెచ్చరించారు.

వైద్యం కోసం ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న విజయభాస్కర్‌రెడ్డి

మంగపేట, ఫిబ్రవరి 27 : బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న మండలంలోని అకినేపల్లిమల్లారానికి చెందిన చెట్టుపల్లి వెంకటేశ్వర్లు (బొంబాయి) వైద్యం కోసం నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి మంగళవారం రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, ట్రస్ట్ గౌరవ సలహాదారుడు నాసిరెడ్డి నాగిరెడ్డి, గ్రామస్తులు కటుకూరి శేషయ్య, తొండపు సంజీవరెడ్డి, నాసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, షేక్ మొయినుద్దీన్, ధూళిపాల బాలకృష్ణ, ఎలగొండ సమ్మయ్య, దూలగొండ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జంపన్నవాగు ఇన్‌ఫిల్టరేషన్ బావిలో ఒకరి గల్లంతు

తాడ్వాయి, ఫిబ్రవరి 27 : జంపన్నవాగులోని ఇన్‌ఫిల్టరేషన్ బావిలో స్నానానికి వెళ్లి ఒకరు గల్లంతయ్యారు. వివరాలిలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా నూజివీడు మండలం ఇస్సన్నపేట గ్రామానికి చెందిన అద్దంకి అంజి జాతరలో కూలీ పనులు చేసేందుకు కుటుంబంతోపాటు మేడారం వచ్చాడు. జాతర ముగియడంతో మంగళవారం తల్లులను దర్శించుకునే ముందు జంపన్నవాగులో స్నానం చేసేందుకు వచ్చాడు. ఈ క్రమంలో కొత్తూరు లోలెవల్ కాజ్‌వే వద్ద వాగులోని ఇన్ ఫిల్టరేషన్ బావిలో దిగాడు. ఈత రాని అంజి నీటిలో మునిగి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది స్థానిక గజ ఈతగాళ్లతో కలిసి గల్లంతైన ప్రదేశంలో గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆచూకీ దొరకలేదు. రాత్రి కావడంతో గాలింపు చర్యలను నిలిపివేశారు.

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 27 : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) బుధవారం వరంగల్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ కోరారు. 'దేశ పాలకుల విధానాలు – నేటి యువత కర్తవ్యం' అనే అంశంపై జరిగే ఈ సదస్సుకు జిల్లాలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎన్నడూలేని విధంగా నిరుద్యోగం పెరిగిందన్నారు. పీజీ, పీహెచ్‌డీ, బీటెక్, ఎంటెక్ చేసిన వారు రైల్వే, పోలీస్ ఉద్యోగాలు కోసం పోటీపడుతున్నారన్నారు. మరి కొంతమంది ఉద్యోగాలు లేక వలస కూలీలుగా మారుతున్నారన్నారు. యువత జీవన విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ చేపడుతున్న విధానాలను నిరసించాలని శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు తిరుపతి, కౌశిక్, రమేశ్‌చారి పాల్గొన్నారు.

అంబేద్కర్ సెంటర్‌లో బస్ షెల్టర్ నిర్మించాలి

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 27 : భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మించాలని టీఎస్ ఎమ్మార్పీఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ టీ రాజేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి శీలపాక హరీశ్, ఆప్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి రాకేశ్ మాట్లాడుతూ అంబేద్కర్ సెంటర్ నుంచే నిత్యం అనేక మంది వివిధ ప్రాంతాలకు బస్సులో ప్రయాణిస్తుంటారని తెలిపారు. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి మున్సిపల్ అధికారులు బస్ షెల్టర్‌ను వెంటనే నిర్మించాలని వారు కోరారు. కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్ల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

లీకైన 'భగీరథ'.. రోడ్డుపై నిలిచిన నీరు

లీకేజీతో బురదమయమైన రోడ్డు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 27 : మిషన్ భగీరథ పైపు లీకేజీతో మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న రోడ్డుపై నీరు నిలిచింది. నీరు వదిలిన సమయంలో నీరు వస్తుండడంతో రోడ్డు గుంతగా ఏర్పడి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నీరు వృథాగా పోతున్నా ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రికార్డులను పారదర్శకంగా తయారు చేయాలి

సింగరేణి డీజీఎం (ఐఏ) రాజాం

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 27 : ఎలాంటి లోటుపాట్లు లేకుండా పారదర్శకంగా రికార్డులను తయారు చేయాలని సింగరేణి డీజీఎం (ఐఏ) నామని రాజాం అన్నారు. మంగళవారం భూపాలపల్లి జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో అకౌంట్స్, అన్ని గనుల పర్సనల్ విభాగాల అధికారులతో ఇంటర్నల్ ఆడిట్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. డీవైఎఫ్ఎం మోహన్ రావుతో కలిసి హాజరైన రాజాం జనవరి 1 వరకు అన్ని విభాగాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న రికార్డులను అధికారులు త్వరగా రూపొందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం వెంకటరామిరెడ్డి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, సింగరేణి అధికారులు గణేశ్, ఉపేందర్, రాజు, క్రాంతికుమార్, శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నల్ ఆడిట్ కమిటీ మీటింగ్‌లో మాట్లాడుతున్న నామని రాజాం

ఇంటర్ పరీక్షలకు రెడీ

- ములుగు జిల్లాలో 10, భూపాలపల్లిలో 8 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- రెండు జిల్లాల్లో పరీక్ష రాయనున్న 7,904మంది విద్యార్థులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యాశాఖ అధికారులు

ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహిస్తున్న ఇంటర్ నోడల్ అధికారి

ములుగు, ఫిబ్రవరి 27 (నమస్తేతెలంగాణ)/ భూపాలపల్లి రూరల్ :ఇంటర్ పరీక్షలకు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థులకు ఇప్పటికే హాల్‌టికెట్లను అందజేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించే పరీక్షలు నేటి నుంచి మార్చి 19 వరకు జరగనున్నాయి. నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి నిరాకరించనున్నారు. ములుగు జిల్లాలో 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 3,979 మంది పరీక్ష రాయనున్నారు. ఇందులో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 1,717 మంది జనరల్ కోర్సులు, 287మంది ఒకేషనల్‌తో కలిపి మొత్తం 2004 మంది పరీక్ష రాయనున్నారు. సెకండియర్ విద్యార్థులు 1696 మంది జనరల్ కోర్సులు, 560 మంది ఒకేషనల్ విద్యార్థులతో కలుపుకొని మొత్తం 1969 మంది హాజరుకానున్నారు.

10 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జాకారంలోని సోషల్ వెల్ఫేర్ బాలురు గురుకుల పాఠశాల, బండారుపల్లిలోని మోడల్ స్కూల్, గోవిందరావుపేట, తాడ్వాయి, మంగపేట, వాజేడు, వెంకటాపురం (నూగూరు), ఏటూరునాగారం మండల కేంద్రాల్లోని జూనియర్ కళాశాలతో పాటు ఏటూరునాగారం గిరిజన బాలికల గురుకుల కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష పత్రాలు కూడా ఆయా మండల కేంద్రాల్లోని పోలీస్‌స్టేషన్లకు చేరాయి. ఉదయం 8:30గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతిస్తామని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

భూపాలపల్లి జిల్లాలో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా మొత్తం 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కే దేవరాజం మంగళవారం తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 2,161 మంది, ద్వితీయ సంవత్సరం 1,764 మంది విద్యార్థులు హాజరుకానున్నారని చెపారు. పరీక్షల పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్‌ను నియమించామన్నారు. పరీక్షల సమాచారం కోసం జిల్లాలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేశామని, 9440283351, 8008878060 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: **8121554649, 9391660036.**
NTW-323172

★Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: **+91 8712312528.**
NTW-5693

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447

CHANGE OF NAME

★**I, SYED KHAJA ZAINULABDDIN JAVID,** R/o. 3-1-279/3, Kakatiya Cly., Hanamkonda, TS. I am Changing My Father Name from SYED KHAJA ABDUL RASHEED to (Late) SYED ABDUL RASHEED QUADRI.
NT-311632

CHANGE OF NAME

I, **VULLI KIRANKUMAR, S/o. VULLE KRISHANAIAH** (New Name), previously called **VULLE KIRAN KUMAR, S/o. VULLE KRISHANAIAH** (Old Name), and R/o. H.No. 5-1-99/3, Seva Nagar, Maripeda Banglow, Beside Old Indane Gas, Maripeda Mandal, Mahabubabad Dist.-506315, T.S., India. and solemnly declare

PLOT FOR SALE

★2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. రామప్ప గుడికి 1.5 kms సమీపంలో, వెంకటాపూర్, ములుగు (D), వరంగల్. సంప్ర: 8686589800.
NTW-323173

★**హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ,** బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అనారోగ్యంతో సమ్మక్క పూజారి మృతి

సిద్దబోయిన దశరథం(ఫైల్)

తాడ్వాయి, ఫిబ్రవరి 27 : అనారోగ్యంతో సమ్మక్క పూజారి సిద్దబోయిన దశరథం (37) మంగళవారం మృతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు వరంగల్‌లోని దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ఇటీవల జరిగిన మేడారం మహా జాతరలో సమ్మక్క పూజారిగా దశరథం చురుగ్గా పాల్గొన్నారు. కొద్దిరోజుల క్రితం అతని అన్న సిద్దబోయిన లక్ష్మణ్‌రావు సైతం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబంతో పాటు మేడారం గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. కాగా, మంత్రి సీతక్క పూజారి దశరథం మృతిపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

టికెట్ తీసుకోని విద్యార్థి

జరిమానా విధించిన ఫ్లయింగ్ స్క్వాడ్

జరిమానా విధిస్తున్న అధికారి

వాజేడు, ఫిబ్రవరి 27 : మండల కేంద్రం శివారులో భద్రాచలం నుంచి ఏటూరునాగారం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ను మంగళవారం వరంగల్ జిల్లాకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు. టికెట్ లేకుండా జగన్నాథపురం నుంచి వాజేడుకు ప్రయాణిస్తున్న విద్యార్థిని గుర్తించి రూ. 100జరిమానా విధించిన అధికారులు కండక్టర్‌ను మందలించారు. టికెట్ లేకుండా ప్రయాణిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదగాలి

ఎంపీపీ పంతకాని సమ్మయ్య

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ సమ్మయ్య

కాటారం, ఫిబ్రవరి 27 : గ్రామీణ స్థాయి క్రీడాకారులు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో జాతీయ స్థాయికి ఎదగాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండలంలోని గంగారంలో జిల్లా స్థాయి కబడ్డీ జట్టు ఎంపిక పోటీలను ఆయన ముఖ్య తిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి కనబర్చాలని, లక్ష్యంతో సాధన చేస్తే విజయం సాధిస్తారని అన్నారు. ఈ ప్రాంత క్రీడాకారులు ఎదిగేందుకు తనవంతు ప్రోత్సాహం ఉంటుందన్నారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడి క్రీడాభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా చొరవ తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చీర్ల తిరుమల తిరుపతిరెడ్డి, నిర్వాహకులు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఓదెలు, విక్రమ్ పాల్గొన్నారు. కాగా, ఈ పోటీల్లో ఎంపికైన జట్టు మార్చి 2న నల్గొండ జిల్లాలో జరిగే 70వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చోరీలకు పాల్పడొద్దు

కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీ దొంగలకు ఎస్సై కౌన్సెలింగ్

దొంగలకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై కృష్ణ ప్రసాద్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 27 : మేడారం జాతరలో కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీ నుంచి వచ్చిన కొందరు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. జాతర సమయంలో చోరీలకు పాల్పడుతున్న 56 మందిని సీసీఎస్ పోలీసులు అందుపులోకి తీసుకొని ఏటూరునాగారం పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఇందులో కొందరు అనుమానితులు, కొందరు దొంగతనం చేస్తూ పట్టుబడిన వారున్నారు. చోరీకి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు. వారం రోజులుగా ఏటూరునాగారం పోలీసుల అదుపులో ఉన్న వారందరికీ ఎస్సై కౌన్సెలింగ్ నిర్వహించారు. గతంలో ఎవరెవరిపై కేసులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీ, నిజామాబాద్, హైదరాబాద్ నుంచి వారు దొంగతనాలు చేసేందుకు వచ్చినట్లు ఎస్సై తెలిపారు. దొంగతనాలకు స్వస్తి పలికి కొత్త జీవితం గడపాలని సూచించారు. మరోసారి చోరీలకు పాల్పడినట్లు తెలిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

టీఎస్ ఏటీఎఫ్ బలోపేతానికి కృషి చేస్తా

వెంకటాపురం (నూగూరు), ఫిబ్రవరి 27 : తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ బలోపేతానికి కృషి చేస్తానని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీర్